Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 266 పేజీలు 8 వెల : 5 బుధవారం 01 ఏప్రిల్ 2026






## 2నుంచి గ్రామసభల నిర్వహణ

కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన

కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్




## లోక్‌సభ ముందుకు అమరావతి బిల్లు

నేడు లేదా రేపు సభలోకి వచ్చే అవకాశం

అమరావతి:రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు బుధవారం లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టనుంది. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం ఉంది. లేదంటే ఏప్రిల్ 2 పార్లమెంట్ ఉభయసభల్లోనూ ఆమోదం పొందవచ్చని తెలుస్తోంది. కేంద్ర హోంశాఖ అధికారులు ఈ బిల్లును లోక్‌సభ బిజినెస్ జాబితాలో చేర్చారు. ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు పేరుతో కేంద్రం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ 2కి సవరణలు చేస్తున్నట్లు బిల్లులో కేంద్రం స్పష్టం చేసింది. సబ్ సెక్షన్ 2లో అమరావతి ఏపీ రాజధానిగా ఏర్పడిందని కేంద్రం పేర్కొంది. ఏపీ సీఆర్డీఏ చట్టంలోని క్యాపిటల్ ఏరియాలో అమరావతి ఏర్పడుతుందని అధికారులు వివరించారు. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును ఏపీ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన విషయం తెలిసిందే.

# అమరావతిపై కేంద్రం చట్టం



### దీనిని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వైకాపా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

### పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు

అమరావతి: అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. దాంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. నేరచరిత్ర ఉన్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు హితవు పలికారు. పార్టీలోని కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలంటూ ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ఎ÷-లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.ద

. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లకు సైతం మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు కూడా చేపట్టామని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తెచ్చామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవులు కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మగ్గాలు ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు



### గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం

### డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష

### సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని సూచన

విజయవాడ: వదంతుల కారణంగా ఒకే సారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు కావడంతో ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో అనేక వదంతుల కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ఆదేశాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎల్.పి.జి వినియోగదారులను పి.ఎన్.జి వైపు మళ్లించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం గ్యాస్, ఆయిల్ డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహన్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి 16 ఏజెన్సీల నుంచి డెలివరీ విషయంలో జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను వెంటనే నివారించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే 146 గ్యాస్ ఏజెన్సీలపై సెక్షన్ 6 ఏ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించి 4 వేలకుపైగా గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి కమర్షియల్ గ్యాస్ వినియోగానికి 70 శాతం వరకు సరఫరా చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. గృహ వినియోగానికి నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45

రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజీల్ నిల్వలపై ఇప్పటికే సమీక్షించామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పుష్కలంగా ఉందని తెలిపారు. 7,900 లీటర్ల పెట్రోల్, 20 వేల లీటర్ల డీజిల్ మనకు రోజు వారీ అవసరంగా ఉందని చెప్పారు. ఈ సమస్య వచ్చిన తర్వాత డీజిల్ 8 శాతం, పెట్రోల్ 2.5 శాతం వినియోగం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం వన్ టైమ్ పాస్వర్డ్ ద్వారానే గ్యాస్ డెలివరీ జరుగుతుందని స్పష్టం చేశారు. గల్ఫ్‌లో యుద్ధం కారణంగా ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమర్షియల్ గ్యాస్ వినియోగించే వారు జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ విషయంలో హోటల్స్, రెస్టారెంట్లు, ఆసుపత్రుల వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 17 రోజుల వరకు ఎటువంటి ఇబ్బంది లేనంతగా గ్యాస్, ఆయిల్ నిల్వలు ఉన్నాయన్నారు. ఎల్.పి.జి, పెట్రోల్, డీజీల్‌పై ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రోజుకు 2.30 లక్షల నుంచి ఎల్.పి.జి గ్యాస్ పంపిణీ 2.70 లక్షలకు పెరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. గ్యాస్ పైప్ లైన్ అవకాశమున్న ప్రాంతాలలో.. ఎల్.పి.జి నుంచి పైపుడ్ నాచురల్ గ్యాస్‌కు మారాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులకు ఈ పైపుడ్ న్యాచురల్ గ్యాస్ వైపు తీసుకువస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దీపం పథకం కింద ఉన్న వారికి అవగాహన కల్పించి పి.ఎన్.జి వైపు మారేలా చేస్తామన్నారు.

# వైసిపి వలసదారులపట్ల అప్రమత్తం

### అవసరం కోసం వచ్చే అవకాశవాదులతో జాగ్రత్త

### పార్టీలో కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

### పార్టీ శ్రేణులకు మంత్రి లోకేశ్ హెచ్చరిక



అమరావతి: వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని.. అవసరం కోసం వచ్చే అవకాశవాదులు పార్టీలో కొనసాగుతారనే గ్యారంటీ లేదన్నారు. కష్ట సమయంలోనూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. వైసీపీ నుంచి వచ్చే వారిని చేర్చుకునే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ.. చర్చించి నిర్ణయం తీసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. మంగళవారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.. అందుకనుగుణంగా శ్రేణుల్ని సిద్ధం చేయాల్సి ఉందన్నారు. యాక్టీవ్ కావాలంటూ జిల్లా పార్టీ అధ్యక్షులకు సూచించారు. యూనిట్, బూత్‌లను బలోపేతం చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహిస్తూ కష్టపడే పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. పార్టీనే సుప్రీమ్ అనేది ఎమ్మెల్యేలకు సైతం స్పష్టం కావాలన్నారు. వైసీపీ అహంకార ధోరణి వల్ల 151 సీట్లు 11 అయ్యాయని పేర్కొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఓర్పు, సహనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ప్రతి బూత్‌కు వెళ్లడం ద్వారా 1985 తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ విజయం సాధించిందని వివరించారు. రెవెన్యూ విషయాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఎంత మాత్రం ఉండకూడదని వివరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాలు, పెట్టుబడిదారుల్ని బెదిరించే వ్యవహారాల్లో ఎమ్మెల్యేల పాత్ర ఉంటే పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని కుండబద్దలు కొట్టారు. పార్టీ బీ ఫామ్ ఇస్తేనే వాళ్లు మళ్లీ ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారనే విషయం గుర్తుంచుకోవాలంటూ వారికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తీరు పార్టీకి నష్టం చేసేలా ఉంటే ఉపేక్షించేందుకు అధినేత సీఎం చంద్రబాబు సిద్ధంగా లేరని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెండింగ్ నామినేటెడ్ పదవులన్నీ ప్రాధాన్యత క్రమంలో త్వరగా పూర్తి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సమన్వయకర్తలు భూమిరెడ్డి, బీదా రవిచంద్ర, సుజయ్ కృష్ణ రంగారావు, దామచర్ల సత్య, దీపక్ రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుదామన్నారు. వినే నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టమని చెప్పారు. మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకులని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిదని అభివర్ణించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రొడక్ట్ అని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. నాయకులను తయారు చేసే కార్ఖానా టీడీపీ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరం మారుతూ వచ్చిందని చెప్పారు. గ్రామ స్థాయి నాయకుడు బాగా పని చేస్తే వారిని గుర్తించి పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టాల్సి ఉందన్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని క్లస్టర్ ఇంచార్జ్‌లకు స్పష్టం చేశారు. చంద్రబాబే మన అధినేత అని తెలిపారు. మనందరం కార్యకర్తలమని పేర్కొన్నారు. ఆయనే మన సేనాధిపతి అని.. మనం సైనికులమని.. దీనిని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు. జగన్ రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్(సీసీడీ) వ్యాధితో బాధపడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో డేటా సెంటర్, అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం, బల్క్ డ్రగ్ పార్క్ వంటి పరిశ్రమలు తానే తెచ్చానంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి లోకేశ్ మండిపడ్డారు. ఆ జబ్బు నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటిదని నారా లోకేశ్ ఈ సందర్భంగా చమత్కరించారు. అందుకే పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తున్నామని చెప్పారు. పార్టీ వల్లే మనకు ఈ గౌరవం లభిస్తోందన్నారు. మనం ఈ స్థాయిలో ఉన్నామంటే చంద్రబాబు కృషే కారణమని.. కలిసికట్టుగా పనిచేయాలంటూ శ్రేణులకు మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !



ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు ట్మ్రలకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది.

ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷–రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా

తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి.

# హర్మ్యూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

**ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్ ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్**




టెహ్రాన్: చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మ్యూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మ్యూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మ్యూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ

# నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షం

## తడిసి ముద్దయిన వరి, పసుపు పంటలు



నిజామాబాద్: జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలుస్తోంది. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో వరి కోతలు చురుగ్గా సాగుతున్నాయి. చేతికి వచ్చిన ధాన్యాన్ని ఆరబోయగా తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోటగిరి, పోతంగల్, బోధన్, ఎడపల్లి ధర్పల్లి, సిరికొండ మండలాల్లో కోతకు వచ్చిన వరి నేల వాలింది. జుక్కల్, బిచ్కుంద నిజాంసాగర్ మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అకాల వానలు పసుపు రైతులను ఇబ్బందికి గురిచేసింది. పసుపు అమ్మేందుకు వచ్చిన రైతులకు నష్టం వాటిల్లింది. ఒకట్రెండు రోజుల్లో పసుపును అమ్మేందుకు రైతులు సిద్ధమవుతుండగా పసుపు కుప్పలు వరద నీళ్లలో మునిగిపోయాయి. ఇదిలావుంటే ఇంకా కొన్నిచోట్ల పంటలు కోతకు రాలేదు. విద్యుత్ సరఫరా సరిగా ఉండడం లేదని పలువురు రైతులు వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. ఒకవైపు రాత్రిపూట కరెంట్ సరఫరా చేస్తుండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే, మరో వైపు పగటిపూట లో వోల్టేజీ కారణంగా ప్రజలు సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఎండలు ముదిరిన తరుణంలో నిరంతర కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. గతంలో సుమారు 18 గంటల వరకు త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేసే వారు. అయితే, ఇప్పుడది 12 గంటల నుంచి 16 గంటల్లోపే పరిమితం కావడం, మరోవైపు సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండడం సాగుకు ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు కరెంట్ ఇస్తుండడంతో నిద్ర కరువవుతున్నదని చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

**ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు**



హైదరాబాద్: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్‌ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్‌ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

ఒంటిమిట్ట: ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి.





బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు.

# పూల వర్షంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**కొనేటమపల్లె గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి**

**కొనేటమ్మ పల్లె,వడ్డేమాన్ గ్రామంలో సిసి రోడ్ హెల్త్ సెంటర్, గోకులం షెడ్డు లను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మార్చి 31:**



నందికొట్కూరు నియోజకవర్గం నందికొట్కూరు మండలం కోనేటమ్మ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, హాజరయ్యారు. వారికి కోనేటమ్మ పల్లె గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి గ్రామ నాయకుల ఆధ్వర్యంలో తప్పెట్లతో, పూల వర్షం కురిపించి వారిని ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజల సందడి వాతావరణం లో ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర రెడ్డి,నూతనంగా నిర్మించిన 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, మరియు నూతనంగా గ్రామ సచివాలయం 43 లక్షల 60 వేలు రూపాయలు, హెల్త్ సెంటర్ 23 లక్షల 94 వేలు రూపాయలు, రైతు సేవా కేంద్రం 23 లక్షల 94 వేల రూపాయలు తో నిర్మించిన భవనాలను కోనేటమపల్లె గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వడ్డమాను గ్రామంలో రెండు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్ మరియు 30 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను
నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య, టిడిపి సీనియర్ నాయకులు
మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, వడ్డేమాన్ గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , కొనేటమ్మ
గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి, వడ్డమాను సర్పంచ్ రామ చంద్రుడు, సత్యంరెడ్డి , నాగేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, ప్రకాశం, దిలీప్ కుమార్ నాయుడు, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో గవర్నర్ అబ్దుల్ నజీర్ కి స్వాగతం

**పలికిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి... .**

**తిరుపతి ఉత్తేజిత మార్చి 31.**



తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం భాగ్యనిలయం వద్దకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కి టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి , తుడా ఛైర్మన్,తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ ఆఫీషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఇతర టీటీడీ అధికారులతో కలిసి స్వాగతం పలికారు. గవర్నర్ దర్శనానికి సంబంధించిన ఏర్పాట్లు మరియు భద్రతా ఏర్పాట్లను అధికారులు సమన్వయం చేశారు.

# నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయండి కప్పట్రాళ్ల గ్రామ రైతులు

**దేవనకొండ మార్చి 31 (ఉత్తేజిత)**




కప్పట్రాళ్ల గ్రామ రైతులు మంగళవారం కర్నూల్ లోని విద్యుత్ శాఖ ఎస్ ఈ ని మర్యాదపూర్వకంగా కలిసి కప్పట్రాళ్ల ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు గురించి వివరించారు. నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అందుకు కావలసిన భూమిని కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు తెలియజేశారు. ఎస్ ఈ మాట్లాడుతూ త్వరలోనే మీకు కచ్చితంగా నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కప్పట్రాళ్ల మల్లికార్జున, సందు పాలెం లాలప్ప, చాకలి లక్ష్మన్న, ఎర్రకోలుట్ల, పెద్ద పాపన్న, తలారి చింపిరన్న, చింతమాను లింగుడు,సత్తన్న, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి తెరుచుకోని అంగన్వాడీ కేంద్రాల తలుపులు!


**సమయ పాలన పాటించని అంగన్వాడి కేంద్రాలు!**

**కన్నెత్తి చూడని అధికారులు!**

**ఉత్తేజిత న్యూస్ మార్చి 31 సి.బెళగల్**



మండల పరిధిలోని కొత్తకోట సెక్టార్లో 32 అంగన్వాడి కేంద్రాలు ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, వేసవి కాలంలో ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంగన్వాడి కేంద్రాలు పనిచేయాలని,ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇందుకు విరుద్ధంగా కొత్తకోట సెక్టార్ లోని పలు గ్రామాల అంగన్ వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి ఆయాలు కానీ,అంగన్వాడీ కార్యకర్తలు కానీ,ఏమాత్రం సమయపాలన పాటించడం లేదు. వివరాల్లోకి వెళితే పలదొడ్డి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం సమయం దాటినా కూడా అంగన్వాడి కేంద్రాన్ని తెరవని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా ముడుమాల గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలలలో,ఒక్కటి కూడా తెరవకపోవడం గమనార్హం. అదేవిధంగా ఈర్లదిన్నే గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాల్లో కేవలం అంగన్వాడి ఆయాలు మాత్రమే కనిపించగా,అంగన్వాడి కార్యకర్తలు ఇద్దరు అంగన్వాడి కేంద్రాలకు సమయానికి హాజరు కాలేదు. కే సింగవరం గ్రామంలో మరో వింత చోటు చేసుకుంది. ఆ గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఆయా మాత్రమే ఉండగా, అంగన్వాడీ కార్యకర్త మాత్రం సమయం దాటినా కూడా ఏమాత్రం విదులకు హాజరు కాలేదు,అంతేకాకుండా పిల్లలను అంగన్వాడి కేంద్రం బయటనే కూర్చోబెట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. అదేవిధంగా కొత్తకోట గ్రామంలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాలలో,కమ్యూనిటీ హాల్ వెనుక ఉన్న అంగన్వాడి కేంద్రం సమయానికి తెరవలేదు. ఇదే గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఒకటో నెంబర్ లో మాత్రమే అంగన్వాడి కార్యకర్త, అంగన్వాడి ఆయా మరియు పిల్లలు కూడా కనిపించారు. మిగతా రెండు సెంటర్లలో కేవలం ఆయాలు మాత్రమే కనిపించారు, అంగన్వాడీ కార్యకర్తలు విధులకు సమయం దాటిన హాజరు కాలేదు. ఇదంతా చూస్తుంటే మండలంలో అంగన్ వాడి కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లల అంగన్వాడి కార్యకర్తలపై,అంగన్వాడి ఆయాలపై నమ్మకముంచుకొని వారి పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో విడిచి వెళ్ళిపోతున్నారు. ఆ నమ్మకాన్ని అంగన్వాడి కేంద్రాల నిర్వాహకులు మాత్రం పట్టి పట్టనట్టుగా ఉంటున్నారు. సమయపాలన పాటించని
అంగనవాడి కేంద్రాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి!



నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి గారి మేనల్లుడు, పాణ్యం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి గారి పెళ్లి కుమారుడు కార్యక్రమ వేడుకల్లో పాల్గొన్న మాండ్ర కుటుంబ సభ్యులు.

# లోకేష్ తప్పు దిద్దుకుంటున్నారా...?



టిడిపి భవిష్యత్తు నాయకుడు, ఐటి, విద్యాశాఖ మంత్రి తాను చేసిన కొన్ని తప్పులను దిద్దుకుంటున్నారా.. ? అంటే అవుననే సమాధానం వస్తోంది. గత ఎన్నికలకు ముందు కార్యకర్తలకే తాను పెద్దపీట వేస్తానని, వాళ్ల సమస్యలను పట్టించుకుంటానని, కార్యకర్తే పార్టీకి ప్రాణమని చెప్పి, ఎన్నికల్లో కార్యకర్తలను ఉత్సాహపరిచి భారీ విజయాన్ని నమోదు చేసుకున్నారు. అయితే..పార్టీ గెలిచిన తరువాత వారిని పట్టించుకోవడం లేదని, వారిని దరి చేరనీయడం లేదని, వారికి పనులు చేయడం లేదని, విలువ ఇవ్వడం లేదనే ప్రచారం జోరుగా జరిగింది. ఈ రెండేళ్లలో జరిగిన కొన్ని సంఘటనలు కూడా దానికి దోహదం చేశాయి. పార్టీ కార్యకర్తలకే విలువ ఇస్తానన్న లోకేష్ పాలనలో అధికారుల మాటకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వచ్చాయి. పొలిటికల్ పాలన ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు దాన్ని విస్మరించి అధికారుల చేతిలో కీలు బొమ్మలా మారారని, ఎంత సేపూ కలెక్టర్ల కాన్ఫిరెన్స్, సమీక్షలు, సమావేశాలంటూ..కాలం వెల్లబుచ్చుతున్నారు తప్ప పార్టీని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు పార్టీ వర్గాల నుంచి బలంగా వచ్చాయి. ముఖ్యంగా ఎన్నో త్యాగాలు చేసిన కార్యకర్తలు పట్టించుకోవడం లేదని, ఏ కార్యాలయానికి వెళ్లినా వైకాపా సానుభూతిపరులైన అధికారులే ఉంటున్నారని, ఇప్పటికీ వైకాపా నాయకులకు, కార్యకర్తలకే పనులు అవుతున్నాయని వారు వాపోతున్నారు. వాస్తవానికి ఇప్పటికీ చాలా కార్యాలయాల్లో వైకాపాకు మద్దతు ఇచ్చే అధికారులే పెత్తనం చేస్తున్నారు. కీలక స్థానాల్లో ఉన్నవారు కూడా వైకాపాకే మద్దతు ఇస్తోన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో కూడా వైకాపా వారికే పనులు జరుగుతున్నాయని, పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరిస్తున్నారనే అభిప్రాయాలు వారిలో బలంగా ఉన్నాయి. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ కార్యకర్తలను చిన్నచూపు చూస్తున్నారని, వైకాపా నుంచి వచ్చిన వారికి, సొమ్ములు ఉన్నవారికే వారు పనులు చేసి పెడుతున్నారనే విమర్శలు, ఆరోపణలు ఉన్నాయి. కొందరు మంత్రులైతే వైకాపా వారికి కొమ్ము కాస్తున్నారని, వైకాపాకు మద్దతు ఇచ్చే అధికారులను తమ కార్యాలయాల్లో నియమించుకుని వారి చేత సొమ్ములు రాబట్టుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులు గడ్డుకాలంలోపనిచేసిన తమ వంటి కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరులు వాపోతున్నారు. ఎక్కడ చూసినా వారిలో నిరుత్సాహం, నిర్వేదం, ఆవేదన వ్యక్తం అవుతోంది. పార్టీ గెలిచిందనే ఉత్సాహం లేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే బాగుందనే కార్యకర్తలు, నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనికి ఇటీవల మంత్రి లోకేష్ చేసిన మరో పని అగ్నిఆజ్యం పోసినట్లైంది. ఆయన పార్టీ ఎమ్మెల్యేలను, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి విందులు ఇవ్వడం పార్టీ కార్యకర్తల్లో ఒకరకమైన నిర్వేదం నెలకొంది. తాము అన్ని త్యాగాలు చేస్తే..గెలిచిన రెండేళ్లల్లో ఒక్కసారి అయినా పిలిచి బాగా పనిచేశారు..అనే మాట అన్నారా...? కనీసం పలకరించారా..? అనే మాట వారినుంచి వచ్చింది. ఎమ్మెల్యేలు, ఎంపీలకు బాగానే ఉంది. వాళ్లకు పదవులు వచ్చాయి..ఆస్తులు వస్తున్నాయి..వాళ్లు సుఖంగానే,సంతోషంగానే ఉన్నారు. కానీ కాడిమోసిన మా పరిస్థితి ఏమిటి..? అనే ప్రశ్న వారి నుంచి వస్తోంది. గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో జెండా భుజాన మోసీ మోసీ భుజాలు అరిగిపోతున్నాయి కానీ మా పరిస్థితి మారలేదంటూ వాపోతున్నారు. ఆ మధ్య ఒకరిద్దరు కార్యకర్తలు ఆర్థిక బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినా పార్టీ నాయకత్వంలో మార్పు రాలేదు. ఇవన్నీ అక్షర సత్యాలు. అయితే..టిడిపి పెద్దలు జరిగిన తప్పును ఆలస్యంగానైనా గుర్తించారు.

# నేటి నుంచి శబలా భోజనాల సంబరాలు

**- ఏప్రిల్ 1 నుండి 5 తేది వరకూ నిర్వహించె శబల భోజనాలనం జయప్రదం చేయండి మిల్లెట్స్ రాంబాబు.**





శబల భోజనాలను జయప్రదం చేయండి అని మిల్లెట్స్ రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం విశాఖపట్నం లోని సింహాచలం కొత్త గోశాల వద్ద శబల భోజనాల పండుగ గురించి సేవ్ సంస్థ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవ్ సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులు పాటు ఉచితంగా నిర్వహించె శబల భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో సేవ్ సంస్థ కో ఆర్డినేటర్ సురేంద్రనాద్ మాట్లాడుతూ ఈ శబల భోజనాలు పండుగను జయప్రదం చేయాలని కోరారు. వేలాది మంది ఈ భోజనాలు పండుగను, వివిధ ఉత్తరాంధ్ర కళ రూపాలు ప్రదర్శన, సంప్రదాయ చేతి వృత్తుల ప్రదర్శన, చెక్క గానుగ, ఆర్గానిక్ విత్తనాలు, ఉత్పత్తుల స్టాల్స్ వివిధ కార్యక్రమలను జయప్రదం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎపి నర్సరీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల చలపతి రావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డా' ఎం.అర్.ఎన్.వర్మ , ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు వర్మ, మేంగొ మేన్ అప్పాజీ, గ్రీన్ క్లైమేట్ టీం కార్యదర్శి జె.వి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణంతకమైన సైనేట్ వాడకం మానవాళికి పెనుముప్పు

**మైనింగ్ పరిసర ప్రాంతాలలో గాలి,నీరు,నేల పూర్తిగా కలుషితం.**

**నీరు,భూమి కలుషితంతో కనుమరుగవుతున్న పండ్ల తోటలు.**

**ఆందోళనలో రైతులు,ప్రజలు.**

**జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి.**

**తుగ్గలి: ఉత్తేజిత ప్రతినిధి**



ప్రాణాంతకమైన సైనైట్ వాడకం మానవాళికి పెనుముప్పని,మైనింగ్ కార్యకలాపాల వలన కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి లు మంగళవారం రోజున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులతో వారు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ మైనింగ్ వారు జొన్నగిరి,బొల్లవానిపల్లె,పగిడిరాయి గ్రామాల పరిధిలో బంగారు వెలికి తీయుటకు అక్కడ ఫ్యాక్టరీను ఏర్పాటుచేసి మైనింగ్ పనులను ప్రారంభించారని,ఈ మైనింగ్ పనులలో భాగంగా వెలికితీసిన బంగారం శుద్ధి చేయడానికి ప్రాణాంతకమైన సైనైట్ వంటి రసాయనాలను వాడడం ద్వారా చుట్టూ ఉన్న భూగర్భ జలాలు,గాలి, భూమి కలుషితం అవుతున్నాయని వారు మంత్రులకు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో అక్కడ గ్రామాలు ఖాళీ చేయవలసిన పరిస్థితి ఉందని,ఇప్పటికే అక్కడి గ్రామాలలో క్యాన్సర్,కిడ్నీ మరియు అంతుచిక్కని వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని,అక్కడ కనీసం తాగునీటికి శుద్ధి జలం కూడా లేదని వారు మంత్రులకు వివరించారు. అక్కడ ఉన్న పంట భూములు పళ్ళ తోటలు బాగా దెబ్బతిన్నాయని,ప్రజలు వాయు కాలుష్యం వలన అనారోగ్యం పాలవుతున్నారని కావున వెంటనే మైనింగ్ నిర్వహిస్తున్న వారిపైన,ఫ్యాక్టరీ పైన,యాజమాన్యం ఆయన తగు తీసుకోవాలని వారు మంత్రులకు వివరించారు. ముఖ్యంగా మైనింగ్ పరిసర ప్రాంతాలలో ఉన్న పండ్ల తోటలలో భూగర్భ జలాలు కలుషితం అయి అక్కడ ఉన్న చెట్లు చనిపోయాయని,పంటలు కూడా సరిగ్గా పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలియజేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమం బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నాగేశ్వరావు, బీజేపీ సాయి,చలపతి,రామకృష్ణ మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# ప్రాణంతకమైన సైనేట్ వాడకం మానవాళికి పెనుముప్పు

**మైనింగ్ పరిసర ప్రాంతాలలో గాలి,నీరు,నేల పూర్తిగా కలుషితం.**

**నీరు,భూమి కలుషితంతో కనుమరుగవుతున్న పండ్ల తోటలు.**

**ఆందోళనలో రైతులు,ప్రజలు.**

**జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి.**



**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:** ప్రాణాంతకమైన సైనైట్ వాడకం మానవాళికి పెనుముప్పని, మైనింగ్ కార్యకలాపాల వలన కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,పరిశ్రమలు శాఖ మంత్రి టీజీ భరత్ లకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి గీత మాధురి,బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి లు మంగళవారం రోజున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులతో వారు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ మైనింగ్ వారు జొన్నగిరి,బొల్లవానిపల్లె, పగిడిరాయి గ్రామాల పరిధిలో బంగారు వెలికి తీయుటకు అక్కడ ఫ్యాక్టరీను ఏర్పాటుచేసి మైనింగ్ పనులను ప్రారంభించారని,ఈ మైనింగ్ పనులలో భాగంగా వెలికితీసిన బంగారం శుద్ధి చేయడానికి ప్రాణాంతకమైన సైనైట్ వంటి రసాయనాలను వాడడం ద్వారా చుట్టూ ఉన్న భూగర్భ జలాలు,గాలి, భూమి కలుషితం అవుతున్నాయని వారు మంత్రులకు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో అక్కడ గ్రామాలు ఖాళీ చేయవలసిన పరిస్థితి ఉందని,ఇప్పటికే అక్కడి గ్రామాలలో క్యాన్సర్,కిడ్నీ మరియు అంతుచిక్కని వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని,అక్కడ కనీసం తాగునీటికి శుద్ధి జలం కూడా లేదని వారు మంత్రులకు వివరించారు. అక్కడ ఉన్న పంట భూములు పళ్ళ తోటలు బాగా దెబ్బతిన్నాయని,ప్రజలు వాయు కాలుష్యం వలన అనారోగ్యం పాలవుతున్నారని కావున వెంటనే మైనింగ్ నిర్వహిస్తున్న వారిపైన,ఫ్యాక్టరీ పైన, యాజమాన్యం ఆయన తగు తీసుకోవాలని వారు మంత్రులకు వివరించారు. ముఖ్యంగా మైనింగ్ పరిసర ప్రాంతాలలో ఉన్న పండ్ల తోటలలో భూగర్భ జలాలు కలుషితం అయి అక్కడ ఉన్న
చెట్లు చనిపోయాయని,పంటలు కూడా సరిగ్గా పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలియజేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమం బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ నాగేశ్వరావు, బీజేపీ సాయి,చలపతి,రామకృష్ణ మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి ....సిపిఎం

**దేవనకొండ మార్చి 31 ( ఉత్తేజిత )**



గత ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు నేపథ్యంలో భారీగా నష్టపోయిన మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు దేవనకొండ మండలంను కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ గత వ్యవసాయ సీజన్ లో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నందు ఆగస్టు మాసం నుండి అక్టోబర్ నెల వరకు అతివృష్టి నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు ఎకరాకు 8 నుండి 10 కింటాలు రావలసిన పత్తి మూడు నాలుగు క్వింటాలకే పరిమితమైందని అదేవిధంగా ఇతర వాణిజ్య పంటలు, వేరుశనగ, కంది ,ఆముదము జొన్న, మొక్కజొన్న వంటి పంటల దిగుబడి భారీగా పడిపోయిందని పెట్టుబడులు మాత్రం వేలకు వేలు పెట్టి దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని కావున ప్రభుత్వం స్పందించి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు నుండి సాగునీరు వస్తున్న పంట కాలువలు లేని నేపథ్యంలో రైతులందరికీ సాగునీరు రావడంలేదని ఇది ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు వాస్తవ పరిస్థితుల్లో గమనించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు కౌలుట్ల, మార్కండేయులు , జయ రాముడు, చిన్న కౌలుట్లయ్య, రామాంజనేయులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు..

# తొట్టంబేడు మండలం పూడి ఎస్టీ కాలనీ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలి!

**గిరిజనుల డీకేటి పట్టా భూమి 2.79 ఎకరాలు అగ్రవర్ణాలు కబ్జా నుండి ప్రతిఘటించిన ఏపీ గిరిజన సంఘంబి కెవిపిఎస్!!**

**కబ్జాకు గురైన గిరిజన భూములో 'టెంకాయ చెట్లు' నాటించి ఎస్టీలకు అండగా నిలబడిన దళితబి గిరిజన సంఘాలు!!!**


**రేపు శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద "రిలే నిరాహార దీక్షలకు పిలుపు"**

**ఏపీ గిరిజన సంఘం, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం.**

**తిరుపతి స్టాపర్ ఉత్తేజిత మార్చి 31.**




శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం పూడి రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెం. 150/3 లో 60 సెంట్లు 2023లో రెవెన్యూబి పోలీసులు సమక్షంలో సర్వే చేసి గిరిజనులకు స్వాధీనపరిచినప్పటికీ ఆ భూములోకి రానీయకుండా దౌర్జన్యంగా పంట సాగు చేసుకుంటున్నా అగ్రవర్ణాల పెత్తందారులను ప్రతిఘటిస్తూ.. మంగళవారం నాడు ఏపీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు గంధం మణి, అంగేరి పుల్లయ్య, రమణయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గిరిజనులకు అండగా నిలబడి.. వారి భూముల్లోకి ప్రవేశించి టెంకాయ చెట్లు నాటి "ప్రతిఘటన కార్యక్రమం" చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్ కెవిపిఎస్ మండల నాయకులు గంధం మణి మాట్లాడుతూ.. తొట్టంబేడు మండలం పూడి ఎస్టీ కాలనీ భూములను కబ్జా చేసిన పెత్తందారులపై చర్యలు తీసుకొని గిరిజన భూములను వారికే స్వాధీన పరచాలని జిల్లా సంబంధిత ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. గిరిజనులకు 1987 సంవత్సరంలో గిరిజన తెగకు చెందిన ఎరుకలబి యానాది కులాలకు 30 మందికి డీ కే టిపట్టాలు ఆనాటి పాలక ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇచ్చిందని తెలిపారు. అదే పూడి గ్రామంలో నివాసి అయినా కంపా రాజమ్మ తండ్రి గంగయ్య పేరుతో 2.ఎకరాలు 78సెంట్లు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత 1996సం. లో చనిపోయినది. అనంతరం ఆమె రెండవ కుమారుడు అయిన కంపా గోపాల్ ఆ భూమి లోనే 70సం. రాలుగా స్వాధీనం లో పెట్టుకొని.. వరి బిమినుములు వంటి పంటలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అయితే అదే గ్రామానికి చెందిన పముజుల నరసింహులు నాయుడు, పముజుల మాధవుల నాయుడు, జి. రత్నయ్య నాయుడు కలసి గిరిజన భూములు అయిన పూడి గ్రామం రెవెన్యూ లెక్క దాఖలా ప్రకారం సర్వే నంబర్..150/6లో 0.10 సెంట్లు,150/3లో 0.45 సెంట్లు,150/8లో 0.01 సెంట్లు, 149/4 లో 0.16 సెంట్లు, 149/8 లో 0.20 సెంట్లు, 150/12 లో 0.17 సెంట్లు, 150/11 లో 0.08 సెంట్లు, 150/5గా లో 0.04 సెంట్లు, 143/11డీ లో 0.72 సెంట్లు, 149/2జ లో 0.58 సెంట్లు, 148/1ఙ లో 0.28 సెంట్లు మొత్తం విస్తీర్ణం 2 ఎకరాల 70 సెంట్లు భూమి పైన స్థానిక గ్రామస్తులు అయిన అగ్రవర్ణాలు పెత్తందారులు పై భూమి పైన కన్ను పడి.. వారికి ప్రభుత్వం ద్వారా ఎటువంటి భూమి పట్టా పాస్ బుక్కులు లేనప్పటికీ, రెవెన్యూ ఆన్లైన్ రికార్డు 1బి లో గిరిజన కులాలకు చెందిన పూర్వీకులు పేరుతో ఉన్నప్పటికీ ప్రస్తుతం వారి కుటుంబ వారసులు పేరుతో రెవిన్యూ రికార్డులో మార్చకుండా.. గిరిజన భూములు కబ్జా చేసిన గ్రామ పెత్తందారులు తమరే పై భూముల్లో వంద సంవత్సరాలుగా వ్యవసాయ సాగులో ఉన్నామని.. గిరిజనులు స్థానికులు కాదని, చనిపోయిన వారికి వారసులు ఎవరు లేరని కాబట్టి పై పట్టా పాస్ బుక్కులు రద్దుపరిచి.. రెవెన్యూ రికార్డులో సాగుదారులుగా మమ్మలను చేర్చాలని కబ్జాదారులే దరఖాస్తు పిటిషన్ వేసి గిరిజనులను కోర్టుల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అన్నారు. కాబట్టి పూడి ఎస్టి కాలనీ గిరిజనులకి అండగా ఏపీ గిరిజన సంఘం కెవిపిఎస్ ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిఘటన కార్యక్రమం ద్వారా కబ్జాకు గురైన భూముల్లో దిగి టెంకాయ చెట్లను నాటి గిరిజనులకు తమ భూములను స్వాధీనం చేయడం జరిగిందని,
జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపించి పూడి ఎస్టీ కాలనీ గిరిజనుల భూములను సర్వే చేసి వారి భూములను వారికే స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకువెళ్తామని న్యాయం జరగని పక్షంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దశల వారి పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.



**డాలర్స్ దివాకర్ రెడ్డి మార్క్ అభివృద్ధి!!**

# ప్రగతి పథంలో తుడా!!

**తిరుపతి ఉత్తేజిత మార్చి 31.**

ఆధ్యాత్మిక నగరి తిరుపతి ముఖచిత్రాన్ని మార్చడంలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తనదైన ముద్ర వేస్తున్నారు. సుమారు మూడు దశాబ్దాలుగా పరిష్కారం కాని శెట్టిపల్లి భూ సమస్యను అత్యంత చాకచక్యంగా పరిష్కరించి, రైతు కుటుంబాల కళ్లలో ఆనందాన్ని నింపారు. చట్టపరమైన చిక్కులను తొలగించి, రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పించడంలో ఆయన చూపిన చొరవ, ఒక నాయకుడికి ఉండాల్సిన చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక సమస్య పరిష్కారం కాదు, దశాబ్దాల తరబడి నలుగుతున్న ఒక సామాజిక చిక్కుముడిని విప్పిన సాహసోపేత నిర్ణయం.

**పర్యావరణ హితం.. అవిలాల చెరువు పునరుజ్జీవం**

నగర విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు దివాకర్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన అవిలాల చెరువును అద్భుతమైన ఎకో-టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. కేవలం పూడికతీత పనులకే పరిమితం కాకుండా, ఆధునిక వాకింగ్ ట్రాక్స్, సుందరమైన పార్కులు, పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతులను కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా అటు భూగర్భ జల మట్టం పెరగడమే కాకుండా, తిరుపతి ప్రజలకు ఒక అద్భుతమైన "గ్రీన్ లంగ్ స్పేస్" అందుబాటులోకి రానుంది.

**మౌలిక సదుపాయాల విప్లవంబిమాస్టర్ ప్లాన్ రోడ్లు**

నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. జీ.వో. ఆర్ టి. నెంబర్.145, 168 ద్వారా నిధుల సమీకరణ చేస్తూ, రికార్డు స్థాయిలో 80 అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారులను పూర్తి చేస్తున్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను జీ.వో.ఎంఎస్.నెంబర్210 ప్రకారం నిధులు విడుదల చేయించి, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యతను పెంచుతున్నారు. దీనివల్ల తిరుపతి నగరం ఒక క్రమబద్ధమైన రీతిలో విస్తరిస్తూ విశ్వనగరంగా ఎదుగుతోంది.

**విలీన గ్రామాల అభివృద్ధి రూ.150 కోట్ల సంక్షేమం**

అభివృద్ధిని కేవలం నగరానికే పరిమితం చేయకుండా, తుడా పరిధిలోని విలీన గ్రామాలకు సైతం విస్తరింపజేశారు. ప్రభుత్వ ఉత్తర్వు జీ.వో. 42 ప్రకారం సుమారు రూ.150 కోట్లతో పల్లెల్లో డ్రైనేజీ, తాగునీరు, కనీస మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఆయన పాలన సాగుతోంది. సామాన్యుడి అవసరాలను గుర్తించి, వాటిని జీవోలుగా మలిచి, అమలు చేయడంలో దివాకర్ రెడ్డి తనదైన వేగాన్ని ప్రదర్శిస్తున్నారు.

**పారదర్శక పాలన - సామాన్యుడికి సొంతింటి కల**

రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతను పెంచుతూ అక్రమ లేఅవుట్లకు అడ్డుకట్ట వేశారు. జి. ఓ. ఎం ఎస్.నెంబర్. 116 నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే ప్లాట్లు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. గడిచిన ఏడాది కాలంలోనే రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు జీవోల సాక్షిగా ఆమోదం ముద్ర వేయించి, ప్రతి రూపాయికి జవాబుదారీతనంగా నిలిచారు. జి. ఓ.ఆర్టి.నెంబర్. 88 ద్వారా పార్కుల సుందరీకరణ చేపడుతూ తిరుపతిని ఒక స్వచ్ఛమైన గ్రీన్ సిటీగా మార్చడంలో దివాకర్ రెడ్డి చూపుతున్న విజన్ భవిష్యత్తు తరాలకు బలమైన పునాది కానుంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర గవర్నర్

**తిరుపతి ఉత్తేజిత మార్చ్ 31.**

తిరుమల శ్రీవారిని మంగళవారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌ను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఇస్తికఫాల్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఎస్.అబ్దుల్ నజీర్ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఈవో, అదనపు ఈవోలు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు భూసేకరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ డా.,ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత మార్చి 31 :**




,జాతీయ రహదారులు పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ - 2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.
ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, గీతాంజలి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, చెన్నై నేషనల్ హైవే పి డి రవీంద్రనాథ్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో మిన్నంటిన గంగమ్మ ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు...

**ఆధ్యాత్మికత, సేవా భావంతో పుట్టినరోజు వేడుకలు...**

**రేణిగుంట ఉత్తేజిత మార్చి 31**



తిరుపతి జిల్లా రేణిగుంట మండల కేంద్రంలో స్థానిక గంగమ్మ తల్లి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మికత మరియు సేవా దృక్పథం మేళవించిన ఈ వేడుకల్లో రాజకీయ శ్రేణులు, అభిమానులు మరియు రేణిగుంట ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా తొలుత రేణిగుంటలోని ప్రసిద్ధ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, సోలా మల్లికార్జున రెడ్డికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ధర్మకర్తగా ఆలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, అమ్మవారి నిండు ఆశీస్సులు ఆయనపై ఉండాలని వేద పండితులు ఆశీర్వచనం పలికారు.
?మల్లికార్జున రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రేణిగుంట పట్టణంతో పాటు మండలం నలుమూలల నుండి అభిమానులు మరియు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున ఆలయ ప్రాంగణానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం అనంతరం, అభిమానులు మరియు కార్యకర్తల కోలాహలం మధ్య సోలా మల్లికార్జున రెడ్డి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, గంగమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఉన్నంత కాలం ప్రజా సేవలో ముందుంటానని ఆయన పేర్కొన్నారు. మల్లికార్జున రెడ్డి కేవలం ధర్మకర్తగానే కాకుండా, కష్టాల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అక్కడకు చేరుకున్న పలువురు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆలయానికి వచ్చిన భక్తులకు, పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు ఎనిమిది వందల మందికి పైగా ప్రజలకు రుచికరమైన భోజనాలను వడ్డించారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఉత్సాహంగా ఈ అన్నదాన సేవలో పాల్గొని అందరికీ భోజన సౌకర్యం కల్పించారు. మొత్తానికి రేణిగుంటలో సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

# సమయానికి తెరుచుకోని అంగన్వాడీ కేంద్రాల తలుపులు!

**సమయ పాలన పాటించని అంగన్వాడి కేంద్రాలు! కన్నెత్తి చూడని అధికారులు!**

**ఉత్తేజిత న్యూస్ మార్చి 31 సి.బెళగల్**



మండల పరిధిలోని కొత్తకోట సెక్టార్లో 32 అంగన్వాడి కేంద్రాలు ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, వేసవి కాలంలో ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంగన్వాడి కేంద్రాలు పనిచేయాలని,ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇందుకు విరుద్ధంగా కొత్తకోట సెక్టార్ లోని పలు గ్రామాల అంగన్ వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి ఆయాలు కానీ,అంగన్వాడీ కార్యకర్తలు కానీ,ఏమాత్రం సమయపాలన పాటించడం లేదు. వివరాల్లోకి వెళితే పలదొడ్డి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం సమయం దాటినా కూడా అంగన్వాడి కేంద్రాన్ని తెరవని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా ముడుమాల గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలలలో,ఒక్కటి కూడా తెరవకపోవడం గమనార్హం. అదేవిధంగా ఈర్లదిన్నె గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాల్లో కేవలం అంగన్వాడి ఆయాలు మాత్రమే కనిపించగా,అంగన్వాడి కార్యకర్తలు ఇద్దరు అంగన్వాడి కేంద్రాలకు సమయానికి హాజరు కాలేదు. కే సింగవరం గ్రామంలో మరో వింత చోటు చేసుకుంది. ఆ గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఆయా మాత్రమే ఉండగా, అంగన్వాడీ కార్యకర్త మాత్రం సమయం దాటినా కూడా ఏమాత్రం విదులకు హాజరు కాలేదు,

# సభ్యత్వంలో రికార్డుల మోత జనసేన పార్టీ శిరివెళ్ల మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్.

ఉత్తేజిత ప్రతినిధి శిరివెళ్ల




శిరివెళ్ల :- జనసేన పార్టీ మండల కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డుల మొత్తం మోగించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మండల కన్వీనర్ గా ఉంటూ పార్టీ అభివృద్ధికి నరేంద్ర యాదవ్ విశేష కృషి చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్ని కష్టాలు ఎదురైనా జనసేన పార్టీ సుప్రీం లీడర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొనిదేల పవన్ కళ్యాణ్ గారిపై ఉన్నటువంటి అపారమైన అభిమానాన్ని చాటుకుంటూ ప్రజల్లో పార్టీని విస్తృత పరిచేందుకు నరేంద్ర యాదవ్ విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా ఆళ్లగడ్డ నియోజకవర్గం లోనే అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేసి రికార్డుల మోత మోగించారు. నంద్యాల జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పశుల నరేంద్ర యాదవ్ మూడవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారు మరియు కొణిదెల నాగేంద్ర బాబు గారు మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఇరిగెల బ్రదర్స్ నుండి ప్రత్యేక అభినందనలు అందుకున్నారు.గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో భారీ విజయం సాధించిన జనసేన పార్టీ..అధికారంలో నేడు కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తూ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ సిద్ధాంతాలను సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని విలేఖరులతో పేర్కొన్నారు.

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా

తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శానసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# హర్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్
ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్

టెహ్రాన్,మా÷-చి చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ
దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

# భూసమస్యల పరిష్కారంలో నాణ్యత పెంచి ప్రజా సంతృప్తిని మెరుగుపరచాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి

నంద్యాల, మార్చి 31 :- ఉత్తేజిత ప్రతినిధి

జిల్లాలో భూసంబంధిత సమస్యలను నాణ్యతతో, పారదర్శకంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతిలోని భూపరిపాలన ప్రధాన కార్యాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూసంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా నుంచి ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, సర్వే ఏడీ శ్రీరాం మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల సమగ్ర




పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే పరిష్కరించిన భూసంబంధిత అర్జీలపై లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను సేకరించి, వారి సంతృప్తి స్థాయిని అంచనా వేయాలని సూచించారు. ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తమైతే, వాటిని మరింత సమర్థవంతంగా పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న 'రెవెన్యూ క్లినిక్స్' ద్వారా ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలను మెరుగుపరచాలని సూచించారు.అంతకుముందు భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, ఐవిఆర్ఎస్ (×ఎ=ూ) ద్వారా పొందుతున్న ప్రజా స్పందనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన అభిప్రాయాలను విశ్లేషించి సేవల నాణ్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# ఉజ్జయినిలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు

ఉత్తేజిత ప్రతినిధి



ఉజ్జయినిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని క్షిప్రానది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాలేశ్వరునికి, మహంకాళి అమ్మవార్లకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు విశేష పూజలు చేశారు. ఇక్కడ ప్రతి 12 ఏళ్లకు కుంభమేళా (సింహస్థ) జరుగుతుందని. ఉజ్జయిని చారిత్రాత్మక కేంద్రం, మోక్షదాయిని నగరమని పిలువబడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు అన్నారు.

# శ్రీ జోగులాంబ సమేత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమం




ఉత్తేజిత ప్రతినిధి

మిడ్తూరు మండలం చెరుకుచెర్ల గ్రామంలో శ్రీ జోగులాంబ సమేత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా స్వామి వార్లను దర్శించుకుని నూతనంగా ఏర్పాటు చేయబోయే ధ్వజస్తంబమునకు ధాన్యమును సమర్పించి పూజాది కార్యక్రమాలలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు.కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, రఘురామయ్య, సర్వోతం రెడ్డి, సుధాకర్ రెడ్డి,వంగల శివరామిరెడ్డి, శేషిరెడ్డి, స్వామిరెడ్డి, ఇద్రుస్, అయ్యన్న, చాకర్ వలి, చంద్రేష్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# .కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



ఉత్తేజిత ప్రతినిధి

కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు...
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ , ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా జిల్లాలో గనుల అభివృద్ధి, మౌలిక సదుపాయల కల్పనపై ఎంపీ నాగరాజు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో చర్చించారు...



జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు, రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గారిని స్టేట్ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా గారు, జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు, ఆదోని ఎమ్మెల్యే గారు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు

# కర్నూలు కలెక్టరేట్ లో జరిగిన బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రులు నిమ్మల రామానాయుడు, టిజీ భరత్.






మంత్రి నిమ్మల రామానాయుడు.

రాష్ట్ర విభజన, వైసీపీ దివాలా పాలన అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ని చంద్రబాబు ఎలా మెరుగు పరుస్తున్నారో వివరించిన మంత్రి నిమ్మల.అభివృద్ధి సంక్షేమం 2 కళ్ళు గా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తుంది.2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉంది.వెంటి లెటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారం తో చంద్రబాబు చక్కదిద్దుతున్నారు.విభజన సమయంలో 58 శాతం జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, కేవలం 46 శాతం మాత్రమే వనరులు దక్కాయి.నిత్యం ప్రకృతి విపత్తులు, తుఫానుల తో అల్లాడే రాష్ట్రాన్ని చంద్రబాబు మెరుగైన పాలనతో గాడి లో పెట్టారు.రాష్ట్ర విభజన కంటే గత 5 ఏళ్ళ వైసీపీ పాలనతోనే ఎక్కువ నష్టం జరిగింది.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ లు కడుతూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.గత వైసీపీ పాలనలో జీతాలు వస్తే చాలు అని ఉద్యోగులు అనుకునేవారు.నేడు ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నాం.నాడు జగన్ మెగా డిఎస్సి అని చెప్పి యువతను మోసం చేశాడు.నేడు ఇచ్చిన మాట ప్రకారం మెదటి ఏడాదే మెగా డిఎస్సి ద్వారా 15941 టీచర్ పోస్టులు భర్తీ చేశాం.నాడు జగన్, ఇంట్లో ఒక్కరికే మేనమామ అని అమ్మఒడి అందించాడు.నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి, ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున తల్లికి వందనం ద్వారా అందిస్తున్నాం.గత 21 నెలల్లో ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం.గత 5 ఏళ్ల పాలన లో విద్యార్థులను మన రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉండేది.నేడు అమరావతి ని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నాం.విధ్వంసమైన పోలవరం ను గాడిలో పెట్టాం.2027 నాటికి పోలవరం ను పూర్తి చేసేలా పనులు చేస్తున్నాం.జగన్ పాలన చూసి రాష్ట్రం వదిలి పారిపోయిన పారిశ్రామిక వేత్త లను, పరిశ్రమలను, ఇంక జగన్ రాడు అనే భరోసా ఇచ్చి తిరిగి తీసుకొస్తున్నాం.కర్నూలు పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పై మాస్టర్ ప్లాన్ తయారు చేయమని చంద్రబాబు ఆదేశించారు.

# అంగన్వాడి కేంద్రం ఉంది కానీ..... టీచర్లు లేరు...?

సమయపాలనలేని....... అంగన్వాడి సెంటర్లు....?9:30 గంటలైనా తెరుచుకొని సెంటర్లు.
ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం. విధులకు అంగన్వాడి టీచర్లు డుమ్మా.

ఉత్తేజిత ప్రతినిధి సి.బెళగల్ మార్చి 31

మండలంలో మొత్తం 58 అంగన్వాడి సెంటర్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఈ 58 అంగన్వాడి సెంటర్లను రెండు సెక్టార్లుగా విభజించి ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో నడపబడుతున్నాయి. ఇందులో సి.బెళగల్ సెక్టార్ కు సంబంధించి 28 అంగన్వాడి సెంటర్లు అలాగే కొత్తకోట సెక్టార్ కు సంబంధించి 30 అంగన్వాడి సెంటర్లు నడపబడుతున్నాయి. గ్రామాలలో నిర్వహించబడుతున్న అంగన్వాడి కేంద్రాల ముఖ్య ఉద్దేశం. పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు గర్భిణీ స్త్రీల సంరక్షణ కోసం పనిచేస్తుంది. ఈ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రజలకు అందించే ముఖ్యమైన సేవలు పోషకాహారం, పిల్లలకు టీకాలు, ప్రీ స్కూల్ విద్యను అందించడం, ఆరోగ్య పరీక్షలు గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులకు సహాయం అందించడం. గ్రామీణ ప్రాంతాలలో చిన్నపిల్లల ఆరోగ్యం పోషణ విద్య అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్న అంగన్వాడి కేంద్రాలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి...? అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భవిష్యత్తును బలపేతం లో కీలక పాత్ర పోషిస్తున్నాయా...? అంగన్వాడి సేవలు గ్రామాలలో నిజంగా అందుతున్నాయా....? పిల్లలకు సరైన పోషకాహారం అందకపోతే వారి భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అంగన్వాడి సేవలు మరింతమెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ సి.బెళగల్ మండలంలోని కొత్తకోట సెక్టర్లో గల అంగన్వాడి కేంద్రాల్లో పనిచేయుచున్న టీచర్లు మాత్రం సమయపాలన లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంగన్వాడి సెంటర్లు నడపాలి అని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా పల్ దొడ్డి, కొండాపురం, ముడుమాల, ఈ ర్లదిన్నె, సింగవరం, కొత్తకోట గ్రామాలలో అయితే ఈ అంగన్వాడి కేంద్రాల పరిస్థితి దారుణంగా ఉంది. ఈ గ్రామాలలో ఉదయం 9:30 గంటలైనా అంగన్వాడి కేంద్రాలు తెరచుకోవడం లేదు. ముఖ్యంగా సింగవరం, కొత్తకోట గ్రామాలలో ఆ యాలు ఉన్న టీచర్లు మాత్రం 11 గంటలకు మధ్యలో విధులకు హాజరవుతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆయాలు అన్ని తానై సెంటర్లను ముందుకు నడుపుతున్నారు. దీనంతటికీ ముఖ్య కారణం ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం అని స్పష్టంగా అర్థమవుతుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొన్నిచోట్ల సమయానికి అంగన్వాడి కేంద్రాలు తెరవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిల్లలకు అందాల్సిన పోషక ఆహారం ఆలస్యంగా లేదా అసలు అందకపోవడం జరుగుతుందని గ్రామాలలో స్థానికులు తెలిపారు. అంగన్వాడి కేంద్రం అంటే పిల్లలకు ఆహారం మాత్రమే కాదు వారి మొదటి పాఠశాల కూడా. అంగన్వాడి కేంద్రాలు బలపడితే దేశం బలపడుతుంది పిల్లల కడుపు నిండితే భవిష్యత్తు వెలుగుతుంది ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేకపోతే చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

# ప్రభుత్వ బ్యాంక్ శుభవార్త.. పెరిగిన వడ్డీ రేట్లు..



దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. మరి ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబంధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరిమితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం. రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న పై వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91 రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది.

రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అక్టోబర్ 1న చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ఇక్కడ వారం నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతంగా ఉంది. ఎస్‌బీఐలో వడ్డీ రేట్లు ఫిబ్రవరి 15 నుంచి స్థిరంగా ఉన్నాయి. అక్కడ జనరల్ పబ్లిక్‌కు 3 నుంచి 7.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ వస్తుంది. ఇక యెస్ బ్యాంకులో చూసినట్లయితే ఇక్కడ సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు ఇది 3.75 శాతం నుంచి 8.25 శాతంగా ఉంది. నవంబర్ 21 న చివరిసారి ఈ వడ్డీ రేట్లను సవరించింది బ్యాంక్.

# తులం బంగారానికి లోన్ ఎంతొస్తుంది..

బ్యాంకులు బంగారంపై లోన్ ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాయి. బంగారం తాకట్టు ఉంటుంది కాబట్టి సురక్షితమైన లోన్‌గా పరిగణిస్తాయి. ఎమర్జెన్సీగా డబ్బులు అవసరమైనప్పుడు వేగంగా లోన్ మంజూరయ్యే మార్గాల్లో గోల్డ్ లోన్ ఒకటిగా చెప్పవచ్చు. అయితే, గోల్డ్ లోన్ తీసుకునే ముందే కొన్ని విషయాలు తెలుసుకోవాలి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై బ్యాంకులు ఎంత రుణం ఇస్తాయి? వడ్డీ రేట్లు ఎంతుండొచ్చు? ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి అనే అంశాలను ఓసారి తెలుసుకుందాం.

చిన్న వ్యాపారుల వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, మీ బంగారానికి భద్రత కూడా తక్కువే. అందువల్ల బంగారంపా రుణాలను పొందేందుకు బ్యాంకు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. వీటిలో ప్రాసెసింగ్ ఫీ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

10 గ్రాములకు ఎంత లోన్ ఇస్తారు?

సాధారణంగా బ్యాంకులు 18 క్యారెట్ల నుంచి 24 క్యారెట్ల బంగారాన్ని తాకట్టుగా పెట్టుకుని లోన్ ఇస్తాయి. బంగారం విలువ కట్టేటప్పుడు ఆభరణాలపై ఉండే రాళ్లు, డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. బ్యాంకులు, బంగారం విలువపై 60 శాతం నుంచి 90 శాతం వరకు లోన్ వస్తుంది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు బ్యాంకులో తనఖా పెట్టాలనుకున్నప్పుడు గరిష్ఠం స్థాయిలో లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు మొగ్గు చూపుతాయి. బంగారం విలువలో 90 శాతం వరకు లోన్ రావచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.64 వేల పైన ఉంది. 90 శాతం లోన్ ఇస్తే మీకు రూ.57 వేల వరకు లోన్ వస్తుంది. అయితే, బంగారం రేటు రోజు రోజు మారుతుంది కాబట్టి మీరు తీసుకునే సమయంలో ఉన్న విలువ ఆధారంగా లెక్కించుకోవాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు 60 శాతమే ఇవ్వొచ్చు.

వడ్డీ రేట్లు.. బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు రుణాలపై 8 నుంచి 26 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు, వ్యవసాయ ఖర్చుల కోసం తక్కువ వడ్డీ రేటుకే బంగారు రుణాలు ఇస్తాయి. అయితే, రుణ గ్రహీతలు వారి పేరు మీద ఉన్న భూమి శిస్తు రశీదులు చూపెట్టాలి. ఇతర రుణాలపై బ్యాంకులు చక్రవడ్డీ వసూలు చేస్తాయి. బంగారు రుణాలపై సాధారణ వడ్డీ మాత్రమే వసూలు చేస్తాయి. రుణ బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లించకపోతే బ్యాంకులు వివిధ మార్గాల ద్వారా నోటీసులు పంపిస్తాయి. వాటికి గడువు తేదీలోగా స్పందించకపోతే బంగారాన్ని వేలం వేస్తాయి.



# రూ.4 లక్షల కోట్లు పెరిగిన సంపద!



దేశీయ బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు సోమవారం ఆరంభం నుంచే జోష్ లో కొనసాగుతున్నాయి. బాంబే ఎక్స్చేంజీ సూచీ సెన్సెక్స్ ఒక స్థాయిలో 1000 పాయింట్ల మేర పెరిగింది. కీలక రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం మార్కెట్లలో జోష్ నింపినట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్ మధ్యాహ్నం 1 గంట సమయంలో 1033 పాయింట్లు పెరిగి 68,514 మార్క్ వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక నిఫ్టీ 50 ఇండెక్స్ సూచీ 317 పాయింట్లు లాభపడి 20,585 మార్క్ పై కొనసాగుతోంది. రూ.4 లక్షల కోట్లు.. స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగుతున్న క్రమంలో బీఎస్ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ కేవలం 15 నిమిషాల్లోనే రూ. 4.09 లక్షల కోట్లు పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ. 341.76 లక్షల కోట్లకు చేరింది. డిసెంబర్ 3వ తేదీన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సెన్సెక్స్‌లో ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్అండ్ టీ, ఎన్‌టీపీసీ, ఎయిర్ టెల్ టాప్ గెయినర్స్ గా ఉన్నాయి. దాదాపు 2 శాతానికిపైగా లాభపడ్డాయి. మరోవైపు.. ఎంఅండ్ఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ సైతం మంచి లాభాల్లో కొనసాగుతున్నాయి. నెస్లే మాత్రమే నష్టాల్లో ప్రారంభమైంది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్ 14 శాతం మేర పెరిగాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 14 శాతం, అదాని పవర్, అదానీ గ్రీన్ ఎనర్జీ 12 శాతం, అదాని ఎంటర్ ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మార్ 6- 8 శాతం మేర పెరిగాయి.

కారణాలు ఇవే.. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. మార్కెట్లు ఎక్కువల రాజకీయ స్థిరాత్వాన్ని కోరుకుంటాయని, మరోసారి మోడీ సర్కార్ వచ్చే సూచనలతో మార్కెట్లు దూసుకెళ్తున్నట్లు నిపుణులు పేర్కొన్నాయి. మరోవైపు.. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కూడా కలిసి వచ్చింది. యూఎస్ ఫెడరల్ బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్ల పెంపు సూచనలతో ట్రేజరీ యిల్డ్స్ కనిష్ట స్థాయికి పడిపోయాయి. మరోవైపు.. శుక్రవారం రూ. 1,589 కోట్లు విదేశీ మదుపరులు ఇన్వెస్ట్ చేయడం కలిసొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 80 డాలర్ల కిందకు రావడం కూడా సానుకూలంగా మారినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# కొత్త సర్వీసులు.. ఫీచర్స్, బెనిఫిట్స్ ఇవే..

ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో ఇకపై సులభంగా పేమెంట్లు చేయొచ్చు. ఈ సర్వీసుల్ని ఉచితంగానే పొందొచ్చు కూడా. ఎస్‌బీఐకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది కస్టమర్లు ఉన్న సంగతి తెలిసిందే.

దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు, అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన భారతీయ స్టేట్ బ్యాంక్.. తాజాగా తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వల్ల చాలా మందికి ఊరట కలుగుతుందని చెప్పొచ్చు. ఇంతకీ ఈ బ్యాంక్ ఏ సర్వీసుల్ని తీసుకొచ్చిందనేది మనం ఇప్పుడు చూద్దాం.

తాజాగా ఎస్‌బీఐ.. వర్చువల్ డెబిట్ కార్డు సర్వీసుల్ని అందుబాటులోకి తెచ్చింది. యోనో కస్టమర్లు ఇకపై ఈ సర్వీసుల్ని ఇప్పుడు ఇంటి దగ్గరి నుంచే పొందొచ్చు. యోనో యాప్ ద్వారా ఈ వర్చువల్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. ఫిజికల్ డెబిట్ కార్డు కోసం బ్యాంకుకు వెళ్లే పని లేకుండానే.. ఆన్‌లైన్‌లో ఈజీగా వర్చువల్ డెబిట్ కార్డు వస్తుంది. ఈ డెబిట్ కార్డు ఎలా పొందాలి? దీనితో కలిగే బెనిఫిట్స్ ఏంటి.. అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాల్ని ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ఎస్‌బీఐకి చెందిన యోనో యాప్ వాడుతున్నారా? ఈ యాప్‌తో తక్షణమే వర్చువల్ డెబిట్ కార్డు జనరేట్ చేసుకోవచ్చు. దాని



ద్వారా క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ నిర్వహించుకోవచ్చు. అలాగే కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ కూడా చేయొచ్చు. ఇంకా కార్డు యూసేజ్ కస్టమైజ్ చేసుకోవచ్చు. లిమిట్ సెట్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. రూపే, వీసా, మాస్టర్ కార్డ్ ఆప్షన్లలో లభిస్తుంది. మీరు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ వర్చువల్ డెబిట్ కార్డు వినియోగించుకోవచ్చు.

ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ క్షణాల్లో వస్తుంది. ఇ-కామర్స్ లావాదేవీల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్లను కూడా మొబైల్ ద్వారా చెల్లించవచ్చు. జీరో ఇష్యూయెన్స్ ఫీజు బెనిఫిట్ ఉంది. వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా లేవు. ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. మీరు యోనో యాప్ ఉపయోగిస్తున్నట్లయితే.. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ సేవలు పొందొచ్చు. ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఈ సేవలు పొందే వీలుంటుంది. క్షణాల్లోనే కార్డును జనరేట్ చేసుకోవచ్చు.




# సుకన్య సమృద్ధి ఖాతా ఫ్రీజ్ అయిందా? ఇలా యాక్టివేట్ చేసుకోండి!

పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో ఇన్వెస్ట్ చేస్తూ మధ్యలో ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో విఫలమయ్యారా? మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఫ్రీజ్ అయిందా? అయితే జరిగేది ఇదే. మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలో తెలుసా? సింపుల్ ప్రాసెస్.. తెలుసుకోండి.

ఆడ పిల్లల భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది. 10 ఏళ్ల లోపు ఆడ పిల్లల పేరుపై పెట్టుబడి పెట్టవచ్చు. వారి ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులకు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే అవకాశం ఉంటుంది. నెల నెలా చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు 8 శాతం మేర అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ కన్నా ఇది ఎక్కువే. ప్రతి ఏటా కంపౌండింగ్ ప్రయోజనం ఇందులో ఉంటుంది. ఇందులో ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను రాయితీ సైతం పొందవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం సాధారణంగా ఇది 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ కలిగి ఉంటుంది. ఏడాది రూ.250 నుంచి రూ. 1.5 లక్షల వరకు ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. పోస్టాఫీసులు, బ్యాంకుల్లో ఈ ఖాతా తెరవచ్చు.

అయితే, చాలా మంది సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకుని కొన్ని నెలలు రెగ్యులర్‌గా పేమెంట్స్ చేసినా.. ఆ తర్వాత వివిధ కారణాలతో పేమెంట్స్ చేయడంలో విఫలమవుతున్నారు. ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్స్ చేయడంలో విఫలమైతే ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అంటే మీ ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఇలా అంకౌట్ ఫ్రీజ్ అయితే ఏం జరుగుతుంది? ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

యాక్టివేట్ చేసుకోండిలా.. మీ అకౌంట్ ఉన్న పోస్టాఫీసు లేదా బ్యాంక్ బ్రాంచుకు వెళ్లాలి. ఖాతాదారుల పేరు, అకౌంట్ నంబర్, ఎందుకు ఖాతా ఫ్రీజ్ అయ్యింది అనే కారణాలు తెలుపుతూ రాతపూర్వకంగా తమ ఖాతాను యాక్టివేట్ చేయాలంటూ వినతి పత్రం అందజేయాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించాలి. మీ ఖాతా ఎన్ని సంవత్సరాలు ఫ్రీజ్ అయితే అన్ని ఏళ్లకు రూ.50 చొప్పున పెనాల్టి చెల్లించాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించినట్లయితే అధికారులు వాటిని పరిశీలించి మీ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీరు మళ్లీ రెగ్యులర్‌గా డిపాజిట్ చేసుకుని బెనిఫిట్స్ పొందవచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ అనేది తిరిగి యాక్టివేట్ చేసుకోవాలంటే ఖాతా ఫ్రీజ్ అయ్యి మూడేళ్లలోపు ఉండాలి. మూడేళ్ల నిర్దేశిత పీరియడ్ దాటినట్లయితే రివైవల్ చేసే అర్హతను కోల్పోతారు. ఇన్‌యా క్టివ్‌గా మారిన ఆరు నెలల లోపు ఖాతాను పునరుద్ధరించడంలో విఫలమైతే, మిగిలిన బ్యాలె న్స్ ప్రభుత్వా నికి బదిలీ చేయబడుతుంది.



# విప్రో బాటలోనే మరో ఐటీ దిగ్గజం షాకింగ్ నిర్ణయం..

భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఇటీవలి కాలంలో షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో.. దీనిని తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొద్దిరోజుల కిందట భారత ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు అదే బాటలో పయనించింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.



ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందంటే? దేశంలోని మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కఠిన నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని తన కార్యాలయం ఆస్తుల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. అనవసర ఖర్చుల మదింపులో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాన్- కోర్ రియల్ ఎస్టేట్ ఎస్టేట్ అసెట్స్ మానిటైజె చేసేందుకు, కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. కొద్ది రోజుల కిందట దిగ్గజ ఐటీ సంస్థ విప్రో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్న సంగతి తెలిసిందే.

విప్రో.. హైదరాబాద్, బెంగళూరులోని తన రెండు ఆఫీసులకు చెందిన ఆస్తుల్ని విక్రయించాలని చూస్తోంది. ఈ ఆస్తుల విక్రయంతో వచ్చిన నగదును కార్యకలాపాల స్థిరీకరణ కోసం వినియోగించాలని భావిస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ వర్క్ మోడ్‌తో.. ఆఫీసుల అవసరం తగ్గినందునే.. వేర్వేరు నగరాల్లోని కార్యకలాపాల్ని స్థిరీకరించడం కోసం ఇలా చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని 14 ఎకరాల స్థలం, బెంగళూరులోని 25 ఎకరాల స్థలం విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ.. బెంగళూరు జిగానీ పారిశ్రామిక ప్రాంతంలో 27 ఎకరాల మేర విస్తరించి ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ క్యాంపస్ విక్రయించాలని చూస్తోంది. ఈ మొత్తం ప్రాంతం విస్తీర్ణం 1.6 మిలియన్ చదరపు అడుగులు. ఇక ఈ ప్రాపర్టీ విలువ రూ. 550 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. రోషిణీ నాడార్ నేతృత్వంలోని టెక్ వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా.. కొత్త రంగాల్లోకి కూడా ప్రవేశించాలని చూస్తోంది. కర్ణాటకలో సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం 400 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఇంకా గతేడాది హార్డ్‌వేర్ వ్యాపారం నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కిందటి ఏడాది చెన్నైలో 6.5 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసింది.



# భారీగా పెరిగిన ఇళ్ల ధరలు..

రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో హైదరాబాద్ మహానగరం దూసుకెళ్తోంది. దిగ్గజ మెట్రో నగరాలతో పోటీపడుతుండటమే కాదు.. వాటికి మించిన డిమాండ్ ఇక్కడ ఉండటం గమనార్హం. ఇక ఇళ్ల ధరల విషయానికి వస్తే లో హైదరాబాద్‌లోనే రేట్లు భారీగా పెరగడం విశేషం. ముంబై, బెంగళూరు వంటివి కూడా మన వెనుకే ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం ఇళ్లకు డిమాండ్ బలంగా కొనసాగుతోంది. ఇది ధరలకు మద్దతిస్తోంది. అంటే ఇళ్ల ధరలు పెరుగుకుంటూ పోతూనే ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే.. హైదరాబాద్ నగరంలోనే ఇతర సిటీలతో పోలిస్తే ధరలు ఎక్కువగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో చూసుకుంటే గనుక దేశంలోని 8 ప్రధాన నగరాల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. ఇళ్ల ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు క్రెడాయ్, కొలియర్స్, లియాసెస్ ఫొరాస్ జాయింట్ రిపోర్ట్‌లో వెల్లడైంది. అయితే ఇతర ప్రధాన నగరాలతో చూస్తే భాగ్యనగరంలోనే రేట్లు ఎక్కువగా పెరగడం గమనార్హం. అన్నింట్లో చూసుకుంటే గనుక హైదరాబాద్ మార్కెట్లోనే కిందటేడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ధరలు పెరిగాయి. ఇక్కడ ఇప్పుడు చదరపు అడుగుకు రూ. 11,040 పలుకుతుండటం విశేషం. ఇదే బెంగళూరులో చూసుకుంటే 18 శాతం మేర పెరిగాయి. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర రూ. 9471గా ఉంది. పుణెలో జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో 12 శాతం పెరిగిన ఇళ్ల ధరలు.. చదరపు అడుగుకు రూ. 9014గా ఉంది. అహ్మదాబాద్‌లో 9 శాతం పెరిగింది. చదరపు అడుగు ధర రూ. 6613 కు చేరింది. ఇక చెన్నైలో 7 శాతం మేర ధరలు పెరిగి ప్రస్తుతం ఇక్కడ చదరపు అడుగు రేటు రూ. 7712 వద్ద ఉంది. దిల్లీ ప్రాంతంలో 12 శాతం ధరలు పెరగ్గా చదరపు అడుగుకు రూ. 8655 పలుకుతోంది. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 12 శాతం ఎగబాకి రూ. 7406 వద్ద కొనసాగుతోంది. ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్‌లో కేవలం ఒక శాతం మాత్రమే ఇళ్ల ధరలు పెరిగాయి. అయినప్పటికీ ఇక్కడ చదరపు అడుగు ధర ఏకంగా రూ. 19,585 వద్ద ఉండటం గమనార్హం. '2023లో ఇళ్ల కొనుగోలుదారుల్లో సానుకూల సెంటిమెంట్ ఉంది. దీంతో హౌసింగ్ రిజిస్ట్రేషన్లు పెరిగిన నేపథ్యంలో.. పరోక్షంగా ఇళ్ల ధరలు పెరిగేందుకు దారితీసింది.' అని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పుకొచ్చారు. భారత్‌లోని 8 ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు 10 శాతం పెరగడం.. పోటీతో కూడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను ప్రతిఫలిస్తోందని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ చెప్పారు.

# ఐసీఐసీఐ బ్యాంక్ కీలక ప్రకటన..

ప్రైవేట్ రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. రూపే క్రెడిట్ కార్డుల్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో డిజిటల్ పేమెంట్స్ ఎక్కువైన సంగతి తెలిసిందే. ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే గతంలో ఈ యూపీఐ యాప్స్‌కు బ్యాంక్ అకౌంట్లు మాత్రమే యాడ్ చేసుకునేందుకు వెసులుబాటు ఉండేది. ఇప్పుడు క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసుకునే ఆప్షన్ వచ్చింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు.. ఆయా అప్లికేషన్లకు తమ క్రెడిట్ కార్డుల్ని లింక్ చేసేందుకు అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు మరో దిగ్గజ బ్యాంక్ ఐసీఐసీఐ కూడా అదే బాటలో పయనించింది. తమ కస్టమర్లకు డిజిటల్ పేమెంట్స్‌ను మరింత చేరువ చేసే ఉద్దేశంతో.. తన రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నామని స్పష్టం చేసింది.

ఈ ఇంటిగ్రేషన్.. ఐసీఐసీఐ బ్యాంకు కస్టమర్లకు తమ రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు అనుసంధానం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇకపై కస్టమర్లు.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఆయా క్రెడిట్ కార్డులతో యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ రూపే కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు లింక్ చేయడం ద్వారా.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినా.. భోజనం చేసినా, వాహనాలకు ఇంధనం కొట్టించినా లేదా బిల్స్ చెల్లించినా.. ఐసీఐసీఐ బ్యాంక్ రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లు ఇప్పుడు యూపీఐ ట్రాన్సాక్షన్ల సౌలభ్యం, సెక్యూరిటీని ఆస్వాదించవచ్చు. దీనికి అదనంగా వినియోగదారులు.. ఆఫ్‌లైన్‌లో పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లలో కూడా సులభంగానే పేమెంట్స్ చేయొచ్చు. ఇకపై ఈ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారులు.. వారి ఖర్చులపై రివార్డు పాయింట్లను పొందొచ్చు. పలు ట్రాన్సాక్షన్లకు రూపే క్రెడిట్ కార్డుల్ని ఉపయోగించే కస్టమర్లకు ఇది అడిషనల్ బెనిఫిట్‌గా మారుతుంది. రివార్డ్ పాయింట్లను పలు ప్రయోజనాల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.





ఈ రోజుల్లో అధిక బరువు కారణంగా ఇబ్బంది పడేవారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది బరువు తగ్గడానికి.. కఠిన ఆహార నియమాలు పాటిస్తూ ఉంటారు. కొందరు తినడం మానేసి కడుపు కాల్చుకుంటుంటే.. మరికొందరు రుచి లేని ఆహారం తింటూ ఇబ్బంది పడుతుంటారు. కడుపు కాల్చుకోకుండా, టేస్టీ ఫుడ్ తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఆ కోవకు చెందినవే డ్రై ఫ్రూట్స్. బరువును తగ్గించడానికి, కంట్రోల్‌లో ఉంచడానికి డ్రై ఫ్రూట్స్ తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. డ్రై ఫ్రూట్స్‌లోని మినరల్స్, విటమిన్స్, మంచి కొవ్వులు.. బరువును తగ్గించడానికి సహాయపడతాయి.

# డ్రై ఫ్రూట్స్ తింటే..









బరువు ఎలా తగ్గిస్తాయి.. మన డైట్‌లో డ్రై ఫ్రూట్స్ చేర్చుకుంటే.. మెటబాలిక్ రేట్ మెరుగుపడుతుంది. వీటినిలోని మినరల్స్, ఎంజైమ్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవన్నీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ అధిక జీవక్రియ రేటుకు దారితీస్తుంది, ఫలితంగా శరీరంలో వేడి ఉత్పత్తి పెరిగి.. శక్తి వ్యయం పెరుగుతుంది. డ్రైఫ్రూట్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. డ్రై ఫ్రూట్స్ శరీరంలోని కొవ్వుగా నిల్వ ఉన్న కేలరీల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఏ డ్రైఫ్రూట్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఎండుద్రాక్ష.. ఎండుద్రాక్ష తరచు మీ ఆహారంలో చేర్చుకుంటే.. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలు తీసుకుంటే.. ఇంకా ప్రభావవంతంగా పని చేస్తాయని అంటున్నారు. ఇవి స్వీట్ క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సోడియం తక్కువగా ఉంటుంది. అయోడిన్, ఫైబర్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. డ్రై అంజీర్‌లో ఫైబ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది.తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. అంజీర్‌లోని పోషకాలు..జీవక్రియ రేటును ప్రోత్సహిస్తాయి. వీటిలో సమృద్ధిగా ఉండే.. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ వ్యాయామం చేసే సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి తోడ్పడతాయి. వీటిలోని ఫైబర్, పొటాషియం.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, శరీరంలో నీటి నిలుపుదలను తగ్గిస్తాయి. తాజా పండ్ల కంటే క్యాలరీలు తక్కువగా ఉంటాయి.

బాదం.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్–ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎక్కువగా తినాలన్న కోరిక తగ్గుతుంది. ఖర్జూరంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచుతుంది. మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఖర్జూరంలోని విటమిన్ శక్తిని పెంచుతుంది. ప్రొటీన్లు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. ఎ, బి1, బి2.. వంటి విటమిన్లు, ఫ్రక్టోజ్, సెల్యులోజ్, ఫైబర్, ఎలక్ట్రోలైట్స్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.





# మైదా, వరి పిండి బదులు..!







మనం ఇంట్లో ఎక్కువగా వరి పిండి, గోధుమ పిండి, మైదా ఎక్కువగా వాడుతుంటాం. చపాతీ, దోశలు, పిండి వంటలు చేయడానికి ఎక్కువగా పిండ్లే ఎక్కువగా వాడుతుంటారు. ఇక మైదాతో బిస్కెట్లు, బ్రెడ్లు, పఫ్‌లు, రోల్స్, నూడుల్స్, మంచూరియా ఇలా ఏది చూసినా అదే. మైదాలాంటి రిఫైండ్ పిండితో చేసిన పదార్థాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతినడమే కాక గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు.. వరి, గోధుమ పిండిని మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాల కంటెంట్, ఫైబర్ అధికంగా ఉండే.. పిండిని మన ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ పోషకాలు, గ్లూటెన్ ఫ్రీ , ఫైబర్ ఉండే తృణధాన్యాల పిండ్లు మన ఆహారంలో చేర్చుకోవాలని అంటున్నారు. శనగపిండి... శనగలు ప్రొటీన్ స్టోర్ హౌస్. అంతేకాదు వీటిలో ఎ,సి,బి6,ఫోలేట్,నియాసిన్, థైమిన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ లాంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇది గ్లూటెన్ ఫ్రీ, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్దకం సమస్య రాదు. పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాదు.. బీపీని అదుపులో ఉంచుతుంది. మీరు వరి, మైదాకు బదులుగా శనగపిండిని వాడొచ్చు. క్వినోవా పిండిలో మన శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. వీటితో పాటు మెగ్నీషియం, కాపర్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ. ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలనిపించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మైదా, వరి పిండికి బదులుగా ఇది మీ ఆహారంలో చేర్చుకుంటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్రౌన్ రైస్ పిండి గ్లూటెన్ ఫ్రీ. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ విటమిన్ బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. బాదం పిండిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. కొబ్బరి పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.



# ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట..











చాలా మందికి ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ టీల కంటే కొన్ని టీలు తాగడం వల్ల హెల్త్ చాలా బావుంటుంది. అదే బ్లాక్ టీ. మరి బ్లాక్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. రెగ్యులర్ టీ, కాఫీల బదులు ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట.. టీ లేనిదే చాలా మందికి గడవదు. కానీ, ఉదయాన్నే తాగితే జీర్ణ సమస్యలు వంటివి వస్తాయి. మరి అలా కాకుండా టీ తాగినా ఎలాంటి సమస్యలు రావొద్దంటే హెల్దీ టీలకి షిఫ్ట్ అవ్వాల్సిందే. అందులో డార్క్ టీ కూడా ఒకటి. ఈ టీ తాగితే బ్లడ్ షుగర్, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. బ్లాక్ టీ.. బ్లాక్ టీ అనేది ఆక్సీకరణ చెందిన ఆకులతో తయారైన టీ. ఇది చైనాకి చెందిన ట్రీ. బ్లాక్ టీ ఆక్సీకరణ చేసిన టీ. గ్రీన్ అలా కాదు. దీనిని ఆక్సీకరణ కాని టీ. రెగ్యులర్‌గా ఈ టీ తాగితే ప్రీ డయాబెటిస్ వచ్చే ప్రమాదం 53 శాతం తక్కువగా ఉందని, అదే విధంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 47 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి వయస్సు, లింగం, జాతి, బాడీమాస్ ఇండెక్స్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, మీరు టీ తాగినప్పుడు అందులో చక్కెర, తేనె వంటి వంటి ఎలాంటి స్వీటెనర్స్ వాడొద్దు. పరిశోధనల్లో.. కొన్ని అధ్యయనాల్లో పాల్గొన్న 1,923 మందికి 436 మందికి డయాబెటిస్ ఉంది. 352 మందికి ప్రీడయాబెటిస్ ఉంది. 1, 135మందికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉన్నాయి. టీ తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు.

షుగర్ తగ్గడం.. అధ్యయనాల ప్రకారం డార్క్ టీ తాగితే డయాబెటిస్ ప్రమాదం తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం జరుగుతుంది. కాబట్టి, మీ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది. రెండోది మీ మూత్రంలో గ్లూకోజ్ విసర్జనని పెంచుతుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది.

రోజూ డార్క్ టీ.. రోజూ ఈ టీ తాగితే మాత్రమం సరిపోదు. మీరు మరి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించుకోవాలి. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని తగ్గించి వాటి బదులు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోండి. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండడంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది.

# ఈజీగా బరువు తగ్గుతారు..







అధిక బరువు అనేది లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడంతో వస్తుంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి, పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధులు వస్తాయి. చాలా మంది బరువు తగ్గడంపై శ్రద్ధ చూపరు. ఊబకాయాన్ని సీరియస్‌గా తీసుకోరు. కానీ, ఇది అనేక సమస్యలకి కారణం. కాబట్టి, బరువు తగ్గాలి. అది ఈజీగా ఎలానో తెలుసుకోండి.


మూడు వారాల్లోనే.. ఆయుర్వేద నిపుణుడు డా. దీక్షా భావ్‌సర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని వెయిట్‌లాస్ రెసిపీస్ గురించి చెబుతున్నారు. మీరు ఈ ఆయుర్వేద బరువు తగ్గించే టిప్స్ ఫాలో అయితే, కేవలం 3 వారాల్లో బరువు తగ్గొచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం బరువు తగ్గడాన్ని ఈజీగా చేయడంలో అల్లం నీరు హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కొవ్వుని కరిగించి కార్బోహైడ్రేట్స్ జీర్ణం చేయడానికి, ఇన్సులిన్ ఉపయోగించే శరీర సామర్థ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌కి హెల్ప్ చేస్తుంది. సూర్యనమస్కారం.. సూర్య నమస్కార్ అనేది 12 విభిన్న యోగా భంగిమల పూర్తి చక్రం. ఇది ఎన్నో లాభాలని అందిస్తుంది. సూర్య నమస్కారం బరువు తగ్గడానికి కూడా హెల్ప్ చేస్తుంది. ఒక్కసారి సూర్య నమస్కారం సరిగ్గా చేస్తే 13.90 కేలరీలు బర్న్ అవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా 12 సార్ల చేయాలని నిపుణులు చెబుతున్నారు. కపాలభాతి.. ప్రాణాయామం బరువు తగ్గడానికి మంచిది. ఇది నేరగా మన శరీర జీవక్రియ రేటు, ప్రేగు ఆరోగ్యం, జీవక్రియకి సంబంధించిన సమస్యలు దూరం చేసేందుకు రెగ్యులర్‌గా 10 నుంచి 15 నిమిషాల పాటు ఈ ప్రాణాయామాన్ని చేస్తే త్వరగా రిజల్ట్ ఉంటుంది. వాకింగ్.. ఉదయం, సాయంత్రం 40 నుంచి 50 నిమిషాల పాటు నడవడం వల్ల అధికబరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్‌గా నడిస్తే పొట్టలోని కొవ్వు కరిగిపోతుంది. నిపుణులు ప్రకారం.. బరువు తగ్గడంలో డైట్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మరీ ముఖ్యంగా సూర్యోదయం తర్వాత, సూర్యాస్తమయానికి ముందే తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. దీనిని ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ అనొచ్చు. అంటే ఉదయం 9 స్టార్ట్ చేస్తే 5 ముగించడం, 10కి తింటే 6కి లాస్ట్ మీల్, 7 అయితే, 11కి లాస్ట్ మీల్ ఉండాలి. ఇలా కొన్ని టిప్స్ పాటించడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

# చెమట పడుతుందా..



చాలా మందికి ఏ కాలమైనా సరే చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంది. ఇది సమస్యలా కనిపిస్తుంది. దీని వల్ల ఏ వస్తువులు పట్టుకున్నా కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఈ సమస్యని తగ్గించేందుకు ఎలాంటి టిప్స్ పాటించాలో చూద్దాం. సాధారణంగా ఎక్కువగా పరుగెత్తినా, నడిచినా, కష్టమైన బరువు మోసినా చెమటలు వస్తుంటాయి. కానీ, మరికొంతమందికి ఏం చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తాయి. అలాంటి వారు బూట్లు, చెప్పులు వేసుకున్నా జారుతుంటాయి. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనికోసం కొన్ని టిప్స్ ఫాలో అయిపోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ముందుగా మీరు చేతులు, కాళ్ళని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఇందుకోసం ఎక్కువగా హార్డ్ స్మెల్ వచ్చే సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడొచ్చు. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది. యాంటీ పెర్స్పిరెంట్స్.. ఇవి మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. ఇవి పాదాలు, చేతుల కోసమే తయారైన ఓ లిక్విడ్. దీనికి అల్యూమినియం క్లోరైడ్ చేతులు, కాళ్ళలో చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కాళ్ళకి చెమట వచ్చే వారు గట్టిగా ఉండే షూ వేసుకోవడం మంచిది కాదు. వదులుగా ఉండేవాటిని తీసుకోవాలి. తేలికైన పదార్థాలతో తయారైన షూ వేసుకోవాలి. అరికాళ్ళలో చెమట వచ్చే వారు సాక్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పీల్చుకునే మృదువుగా కాటన్ సాక్స్‌లు వాడడం మంచిది. ఇది అదనపు చెమటను గ్రహిస్తుంది. చేతులు, కాళ్ళ నుండి అదనపు చెమటను పీల్చడానికి టాల్కమ్ పౌడర్ వాడొచ్చు. వీటితో పాటు మొక్కజొన్న పిండిని కూడా వాడొచ్చు. దీని వల్ల అదనపు తేమ తగ్గుతుంది. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వాడొచ్చు. బ్లాక్ టీ డికాషన్‌లో అరచేతులు, అరికాళ్ళని 20, 30 నిమిషాలు ఉంచండి. ఇందులో ఆస్ట్రింజెంట్ లక్షణాలు అరచేతులు, పాదాల్లో అధిక చెమటని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి.

# ఏ బిందీ పెట్టుకుంటే మంచిదంటే..



బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు. బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది. మరి ఆ టిప్స్ ఏంటో చూద్దాం. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. హార్ట్ షేప్.. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి. డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి. చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది. కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# కొబ్బరినూనెతో..!



కొబ్బరి నూనెను కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. చాలా ప్రాంతాల్లో దీన్ని వంటకు కూడా వాడుతుంటారు. కొబ్బరినూనె మన డైట్?లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొబ్బరి నూనె మన నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికీ మీకు తెలుసా..? కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడతాయి. దంత క్షయాన్ని నివారించవచ్చు.. కొబ్బరి నూనె స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ వంటి నోటి బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయపడుతుంది. స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ దంత క్షయానికి, కావిటీస్‌కు ఇది ప్రధాన కారణం. నోటి దుర్వాసన తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది, దీనిలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. ఈ సంతృప్త కొవ్వు హెలికోబాక్టర్ పైలోరీ, హెలిటోసిస్ (దుర్వాసన)కి దోహదపడే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధించడానికి తోడ్పడుతుంది.చిగురువాపుకు చికిత్స చేస్తుంది..కొబ్బరి నూనె చిగుళ్ల వ్యాధి, చిగుళ్లలో మంట, చికాకు కలిగించే చిగుళ్ల వ్యాధికి చికిత్స చేస్తుంది. చిగుళ్ల వాపు కారణంగా, దంత నష్టం జరిగే అవకాశం ఉంది. టూత్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలోని ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీమైక్రోబయ ల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి, ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. కొబ్బరి నూనె.. పళ్ల సెన్సిటివిటీని కూడా తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను ఉపయోగించడం వల్ల చిగుళ్లు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.




# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్

**మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన**

బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.



# దురంధర్-2 ఓ చెత్త సినిమా అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ



ధురంధర్ 2' సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ 'తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు. ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికిరాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా? అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి

# చెల్లి నిర్మాత... అన్న హీరోగా బరిలోకి

## వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం

## హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో



దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సక్సెస్ సమయంలో టీమ్ సభ్యులను సోషల్ మీడియా నుంచి దూరం పెట్టడం వెనుక అసలు కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. రిషబ్ శెట్టి ఈ అంశంపై స్పందించే వరకు ఈ సస్పెన్స్ కొనసాగడం ఖాయం.



# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఇప్పట్లో ఆ ఆలోచన లేదన్న సాయి పల్లవి..!



లేడీ పవర్ స్టార్ అంటూ అభిమానులు ముద్దుగా పిలుచుకునే సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచింది. సాధారణంగా హీరోయిన్ అనగానే స్కిన్ షో, గ్లామర్ పాత్రలు గుర్తుకు వస్తాయి. కానీ సాయి పల్లవి కెరీర్ ఆరంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. గ్లామర్ పాత్రలు చేయకుండా చాలా క్లీన్‌గా కెరీర్‌ను కొనసాగిస్తూ వస్తోంది. ప్రస్తుత కాలంలో ఇలాంటి హీరోయిన్స్ చాలా అరుదుగా ఉంటారు. ముఖ్యంగా సాయి పల్లవి వంటి హీరోయిన్ మరెవ్వరూ లేరు అనేది ఆమె అభిమానుల మాట. ఇంత క్లీన్ ఇమేజ్ ఉంది కనుకే ఈమెకు రామాయణంలో సీత పాత్రలో నటించే అవకాశం దక్కింది అనేది చాలా మంది మాట. ఆ విషయం పక్కన పెడితే సాయి పల్లవి పెళ్లి గురించి ఇటీవల ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఆమె త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కేందుకు రెడీ అవుతోందంటూ వచ్చిన వార్తలు ఆమె ఫ్యాన్స్‌లో చర్చనీయాంశం అయ్యాయి. తాజాగా సాయి పల్లవి పెళ్లి వార్తలపై క్లారిటీ ఇచ్చింది. ఎళ్లి వార్తలపై సాయి పల్లవి క్లారిటీ... సాయి పల్లవి పెళ్లి గురించి పదే పదే వార్తలు రావడానికి ప్రధాన కారణం ఆమె చెల్లి ఇప్పటికే పెళ్లి చేసుకుంది. సాయి పల్లవి చెల్లి పెళ్లి అయింది, కానీ ఇప్పటివరకు సాయి పల్లవి పెళ్లి కాలేదు, అందుకే ఆమె కుటుంబ సభ్యులు పెళ్లి విషయమై ఒత్తిడి చేస్తున్నారని, అందుకే పెళ్లికి సిద్ధం అయిందనే వార్తలు వచ్చాయి. వ్యాపారవేత్త తో పెళ్లికి ఏర్పాట్లు అంటూ కూడా పుకార్లు షికార్లు చేశాయి. దాంతో సాయి పల్లవి సన్నిహితులు అవన్నీ ఒట్టి పుకార్లే అంటూ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినా కూడా సాయి పల్లవి పెళ్లి విషయంలో పుకార్లు ఆగడం లేదు. ఎట్టకేలకు ఆమె నుంచి స్పందన రావడంతో మీడియాలో వార్తలకు చెక్ పడ్డట్లు అయింది. తాజాగా సాయి పల్లవి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ తాను పెళ్లి చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని క్లారిటీ ఇచ్చింది. అంతే కాకుండా అవన్నీ వట్టి పుకార్లే అని చెప్పుకొచ్చింది.

## ఆ హీరోతో సిస్టర్ రోల్‌పై సమస్య లేదు..

# మదర్‌గా మాత్రం చేయను




రాశి ఒకప్పుడు టాలీవుడ్‌ను తన అందం, అభినయంతో ఏలిన సీనియర్ నటి రాశి, రెబల్ స్టార్ ప్రభాస్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి.ఒకప్పుడు టాలీవుడ్‌ను తన అందం, అభినయంతో ఏలిన సీనియర్ నటి రాశి, రెబల్ స్టార్ ప్రభాస్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. ప్రభాస్ పక్కన నటించాలనే కోరిక ఉన్నప్పటికీ, ఆయనకు తల్లిగా మాత్రం నటించనని ఆమె తెగేసి చెప్పారు. ఈ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై ఆమె స్పందిస్తూ, అక్క లేదా చెల్లి పాత్రలు చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ 'అమ్మ' అని పిలిపించుకునే పాత్రలకు మాత్రం తాను సిద్ధంగా లేనని క్లారిటీ ఇచ్చారు. ఆ వివరాలు చూద్దాం .. కానీ అమ్మగా చేయను: నటి రాశి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ప్రభాస్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ప్రభాస్ మొదటి సినిమా 'ఈశ్వర్' ట్రైలర్ చూసినప్పుడే ఆయన పెద్ద స్టార్ అవుతారని తన సోదరుడితో చెప్పానన్నారు. అయితే, ప్రభాస్ సరసన నటించే అవకాశం వస్తే తల్లి పాత్రను మాత్రం ఒప్పుకోనని ఆమె స్పష్టం చేశారు. ఇక దానికి కారణం వారిద్దరి వయస్సు దాదాపు దగ్గరగా ఉండటమేనని ఆమె అభిప్రాయపడ్డారు. "ప్రభాస్ నన్ను అమ్మా అని పిలవడం నేను తట్టుకోలేను, అందుకే అలాంటి పాత్రలు వస్తే సున్నితంగా తిరస్కరిస్తాను" అని రాశి చెప్పుకొచ్చారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.